బ్లాక్‌మెయిలర్ వద్దు.. బ్రిల్లియంట్ రాకేశ్ ముద్దు

వీ.ఎం.బంజరలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, మే 22 : పట్టభద్రుల ఎన్నికల్లో బ్లాక్‌మెయిలర్‌ను పక్కన పెట్టి బ్రిలియన్ట్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం వీఎం. బంజరలో మాజీ సర్పంచ్ భుక్యా పంతులి నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రులు ఎవరి ఒత్తిడికి తలొగ్గకుండా స్వచ్ఛంధంగా ఓటు వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నపై సోషల్ మీడియాపై వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ చదువుకున్న వ్యక్తులుగా బ్లాక్‌మెయిలర్‌ను పక్కన పెట్టి విద్యావంతుడైన తెలంగాణ ముద్దుబిడ్డ, బీఆర్ఎస్ బలపర్చిన బ్రిలియన్ట్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకునేలా ఓటర్లను అభ్యర్థించాలన్నారు. ఈ నెల 24న ఉదయం 9 గంటలకు సత్తుపల్లి సిద్ధారంరోడ్డు ఫంక్షన్‌హాల్‌లో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొనే సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్, నాయకులు లక్కినేని వినీల్, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు మందడపు అశోక్‌కుమార్, తేజావత్ తావునాయక్, బెల్లంకొండ చలపతిరావు, కొత్తగుండ్ల అప్పారావు, కాక సీతరాములు, గువ్వల వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, దొడ్డపునేని రవి, నరుకుళ్ల సత్యనారాయణ, కోఆప్షన్‌సభ్యులు ఎస్.కే.గౌస్, ఇస్లావత్ రమ్మి, గంధం దుర్గయ్య, చిలకాని నీలాద్రిబాబు, ఆళ్ల అప్పారావు, కొప్పుల రంగారావు, గోవింద రావు, కావిటి మారేశ్వరరావు, యలమద్ది శ్రీను పాల్గొన్నారు.

పెనుబల్లిలో...

పెనుబల్లి, మే 22 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ఓటు ప్రాధాన్యత ఇవ్వాలని వీఎం.బంజరలో బుధవారం మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఇంటికి వెళ్లి రాకేశ్‌రెడ్డిని గెలిపించుకుంటే కలిగే ఉపయోగాలను వివరించి, తప్పనిసరిగా ఓటు వేయాలని కోరారు. వీఎం.బంజరలో మండల ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రసాద్, పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజావత్ తావునాయక్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కే.గౌస్, మరీదు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

వైరా టౌన్, మే 22 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుకైన రాకేశ్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో

హాజరైన నాయకులు, కార్యకర్తలు

ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పట్టభద్రులకు అండగా నిలిచేది రాకేశ్‌రెడ్డినే

సత్తుపల్లిటౌన్, మే 22 : పట్టభద్రులకు అండగా పట్టభద్రుల పక్షాన నిలిచే గొంతుకైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం సత్తుపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 24న సత్తుపల్లిలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలను ప్రతిఒక్కరినీ భాగస్వామ్యం చేసే విధంగా ప్రతిఒక్కరికీ ఆహ్వానం అందించాలని నాయకులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేశ్, జడ్పీటీసీ కూసంపూడి రామారావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, యాగంటి శ్రీనివాసరావు, షేక్ రఫీ ఉన్నారు.తతతత

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

వేంసూరు, మే 22 : ఈ నెల 24న సత్తుపల్లిలో గ్రాడ్యుయేట్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. బుధవారం వేంసూరు మండల బీఆర్ఎస్ నాయకులతో మర్లపాడులో ఏర్పాటు చేసిన సమావేశంలో సండ్ర వెంకటవీరయ్య మాట్లాడారు. గ్రామాల్లో నాయకులు గ్రాడ్యుయేట్లను కలుసుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలన్నారు. సమావేశంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, కంటే వెంకటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్‌రెడ్డి, యర్రా రమేష్, మిర్యాల ప్రసాద్, మోరంపూడి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

తల్లాడలో..

వైరాటౌన్, మే 22 : పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికీ ఉందన్నారు. గ్రామంలో గ్రాడ్యుయేట్లను కలుసుకొని రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలని తెలిపారు.

బీఆర్ఎస్ నేతల ప్రచారం..

ముదిగొండ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముదిగొండ, మే 22: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ముదిగొండ మండలంలో ఆ పార్టీ నాయకులు బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గోకినేపల్లి గ్రామంలో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న రాకేశ్‌రెడ్డి.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు, ఇక్కడి ప్రజలకు సేవ చేసేందుకే తన ఉద్యోగాన్ని వదులుకొని మరీ వచ్చారని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న రాకేశ్‌రెడ్డిని గెలిపించుకొని శాసనమండలికి పంపితే నిరుద్యోగుల సమస్యలపై ఆయన పోరాడుతారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి బిచ్చాల తిరుమలరావు, పార్టీ నాయకులు తోట ధర్మారావు, రవికాంత్, బంక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

24న సత్తుపల్లిలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

హాజరుకానున్న మాజీమంత్రి తన్నీరు, ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, పల్లా

సత్తుపల్లి, మే 22 : గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 24న సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 9 గంటలకు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్, పల్లా రాజేశ్వరరెడ్డి, పట్టభద్రుల బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితరులు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి సత్తుపల్లి నియెజకవర్గంలోని పట్టభద్రులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

మాజీ ఎమ్మెల్యే సండ్ర

బీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

వైరా టౌన్, మే 22 : కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఇస్సపల్లి ప్రసన్నకుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ప్రసన్నకుమార్ బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండడంతో పార్టీ ప్రమాద బీమా ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును బుధవారం మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఇంటి వద్ద ప్రసన్నకుమార్ కుటుంబసభ్యులకు సండ్ర వెంకటవీరయ్య అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, మండల నాయకులు పాల్గొన్నారు.

ఈసెట్ పరీక్షా ఫలితాల్లో మిస్ట్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

సత్తుపల్లిటౌన్, మే 22 : జేఎన్‌టీయూ విడుదల చేసిన ఈసెట్-2024 పరీక్షా ఫలితాల్లో మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈసెట్ పరీక్షా ఫలితాల్లో వంద లోపు ర్యాంకులను ఇద్దరు విద్యార్థులు, 200లోపు ర్యాంకులు ఆరుగురు విద్యార్థులు, 1000 లోపు ర్యాంకుల 18 మంది విద్యార్థులు సాధించారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, డిప్లామా డీన్ ఎం.వీ.రామచంద్ర రావు, ఇంజినీర్ డీన్ జాకీర్‌హుస్సేన్ అభినందించారు.

రాయల కుటుంబానికి పరామర్శ

రాయల చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నల్లమోతు, కొండబాల, తాతా మధు

సత్తుపల్లి, మే 22 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడెం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. వారి వెంట రాయల రామారావు, కాపా వీరకృష్ణారావు, డి. రఘు, నాయుడు శ్రీను పాల్గొన్నారు.

'రేపటి హరీశ్‌రావు పర్యటనను జయప్రదం చేయండి'

ఖమ్మం రూరల్, మే 22: ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం జరుగనున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పర్యటనను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బారుగూడెంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటుచేసిన పాలేరు నియోజకవర్గ పట్టభద్రుల సన్నాహక సమావేశానికి ఆయన హాజరుకానున్నట్లు చెప్పారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశాన్ని మండలంలోని పార్టీ శ్రేణులు, పట్టభద్రులు విజయవంతం చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గ సమన్వయకర్త తాళ్లూరి జీవన్‌కుమార్ తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు.

మార్కెట్‌కు వేసవి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, మే 22: నగర వ్యవసాయ మార్కెట్‌కు వేసవి సెలవులు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొద్ది రోజుల నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యం, ఖరీదుదారులు, కమిషన్‌దారులు, కార్మికుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ నెల 20 నుంచి జూన్ 6వ తేదీ వరకు క్రయవిక్రయాలు జరగవని, 7వ తేదీ నుంచి మార్కెట్లో యథావిధిగా క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. ఈ విషయాన్ని గ్రహించి రైతులు పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకరావద్దని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కూసుమంచి, మే 22: శుక్రవారం నుంచి జరగబోయే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోసం మండలంలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కూసుమంచి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ (ఎస్‌వో) అజితకుమారి తెలిపారు. ఇటీవలి ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులకు శుక్రవారం నుంచి ఈ నెల 31 వరకూ ఈ సప్లిమెటరీ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. తమ కేంద్రంలో 68 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నటుల తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, రెండో సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయిత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మే 22: ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో ధరణీ దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి రోజూ తహసీల్దార్ కనీసం 25 ఫైళ్లు సమర్పించాలని, రిజిస్ట్రేషన్లలో పెండింగ్ స్లాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి. గణేష్, ఎల్.రాజేంద్రగౌడ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం, మే 22: విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా మండల పరిధిలోని కోయచలక ఫీడర్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఇందిర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కోయచలక, రేగులచలక, శివాయిగూడెం, దారేడు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. బావోజీతండా సబ్‌స్టేషన్ మల్లేపల్లి ఫీడర్ పరిధిలోనూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మల్లేపల్లి, పరికలబోడుతండా, జింకలతండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలివేస్తున్నామని మంచుకొండ ఏఈ తెలిపారు.

ఆహార కల్తీలను నిరోధించాలని వినతి

మామిళ్లగూడెం, మే 22: జిల్లాలో ఆహార కల్తీలను నిరోధించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. వెంటనే అన్ని రకాల కల్తీలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంల్ మాస్‌లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవుల అశోక్, డివిజన్ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి, నాయకులు కె, శ్రీనివాస్, ఆజాద్, లక్ష్మి, రాకేష్, సురేష్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs Apply Now!
★ఒంటిగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

20 ఏళ్లకు కలిశాం.. ఎలా ఉన్నారు..?

అలనాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చింతకాని, మే 22: '20 ఏళ్లకు కలిశాం.. ఎలా ఉన్నారు..? ఎక్కడుంటాన్నారు? ఏం చేస్తున్నారు?' అంటూ సాగిన ఆత్మీయ పలుకరింపులు.. ఓ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మధురానుభూతులను మిగిల్చాయి. 'ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టునీడలో..' అంటూ సాగిన గీతాలాపనలో.. సరిగ్గా 20 ఏళ్ల క్రితం నాటి స్మృతులన్నీ నెమరువేసుకున్న సందర్భం సాక్షాత్కరించింది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆత్మీయ పలుకరింపులు..

అప్పట్లో తామంతా ఒకే తరగతిని పూర్తి చేసి వీడ్కోలు తీసుకున్న క్షణాలను, అప్పటిదాకా తమతో సాగిన తమ తరగతి మిత్రుల సాంగత్యాలను ప్రతి ఒక్కరూ నెమరువేసుకున్నారు. ఎక్కడ చూసినా ఆత్మీయ పలుకరింపులు, ఆలింగనాలే తారసపడ్డాయి. చింతకాని మండలం కొదుమూరు ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు అదే పాఠశాలలో బుధవారం నిర్వహించుకున్న ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. 20 ఏళ్ల తరువాత మళ్లీ అదే పాఠశాలలో కలుసుకున్న వాళ్లంతా.. అలనాటి అల్లరి చేష్టలను, మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆరాధించి ఘనంగా సత్కరించారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. 'వీడలేమంటు.. వీడుకోలంటు..' అంటూ వీడ్కోలు తీసుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు రఫీ, భద్రయ్య, యోహాను, ఖాజా మియా, పూర్వవిద్యార్థులు రమేశ్, నరేశ్, లక్ష్మణ్, షబ్బీర్, సత్యనారాయణ, మాధవి, శైలజ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై పూర్తి అవగాహన ఉండాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వీపీ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ. గౌతమ్

మామిళ్లగూడెం, మే 22: ఎన్నికల విధులు, బాధ్యతలపై సెక్టార్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా నియమించబడ్డ సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎక్కడా చిన్న పొరపాట్లు లేకుండా, జీరో ఎర్రర్‌తో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, తక్కువ ఓటర్లు కదా అనే భావన రావొద్దని, ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో జరుగుతాయని అన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేసి, కనీస మౌలిక సదుపాయాల కల్పన పరిశీలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలల్లో ఏర్పాటు చేస్తారని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగించుకొని తిరిగి వారిని రిసిప్షన్ కేంద్రానికి తీసుకువచ్చే బాధ్యత సెక్టార్ అధికారులదేనని అన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ సెక్టార్ అధికారుల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప ఎన్నికల సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేత

వైరాటౌన్, మే 22 : అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలు, కళాశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వైరా నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పుప్పాల నాగరాజు, కోటప్రేమ్‌కుమార్ కోరారు. బుధవారం పట్టణంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో ఫీజుల్లో దోపిడిని అరికట్టే విధంగా ఫీజుల్లో నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా పది పూర్తి చేసిన విద్యార్థుల నుంచి స్టడీ సర్టిఫికెట్, టీసీలకు పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల విద్యార్థులకు 25% ఉచితంగా విద్య అందించాలని కోరారు. కార్యక్రమంలో వైరా డివిజన్ ఉపాధ్యక్షులు వేమూరు అజయ్, సహాయ కార్యదర్శి హేమంత్, జస్వంత్, చరణ్, కమిటీ సభ్యులు, గణేష్,మనోహర్, ఉపేందర్, గోపి, సాయి పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

ముదిగొండ, మే 22: ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం అల్లీపురానికి చెందిన సుద్దాల దినేశ్ (18) ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తుంటాడు. ఈ నెల 20న ముదిగొండ మండలం కమలాపురంలో బంధువుల ఇంట్లో ఓ శుభకార్యానికి హాజరయ్యాడు. మధ్యాహ్నం సమయంలో అక్కడే ఎలుకల మందు తాగాడు. దినేశ్ స్పృహతప్పి పడిపోవడంతో బంధువులు అతడిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతడు అక్కడ చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో మంగళవారం రాత్రి మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ముదిగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ప్రేమ విఫలం కావడంతోనే దినేశ్ ఎలుకలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించామని ఎస్ఐ నరేశ్ తెలిపారు.

జూదరుల అరెస్టు

ఎర్రుపాలెం, మే 22: మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామ ఫారెస్ట్ ల్యాండ్ శివార్లలో పేకాట ఆడుతున్న పది మంది జూదరులను ఎర్రుపాలెం ఎస్సై వెంకటేశ్ బుధవారం పట్టుకున్నారు. వీరిలో బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మడుపల్లి గోపాలస్వామి, అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన కాలసాని కృష్ణయ్య, అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన శెట్టిపల్లి నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గుజ్జుల శ్రీనివాసరెడ్డి, బండి నాగసైదులు, అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన చింత వెంకటేశ్వరరావు, పెగళ్లపాడు గ్రామానికి చెందిన గురిజాల రాంబాబు ఉన్నట్లు చెప్పారు. బనిగండ్లపాడు గ్రామానికి చెందిన చలపతి, బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కృష్ణయ్య, బంజరాకు చెందిన బొక్కా బాబులు పరారీలో